హైదరాబాద్ వార్త

27, 28 తేదీల్లో 'హైదరాబాద్ మారథాన్'

మెడల్స్ ఆవిష్కరిస్తున్న సుమిత్‌దేబ్, నారాయణ టివి, నిఖత్‌జరీన్ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : భారతదేశంలో ప్రజాదారణ పొందిన హైదరా బాద్ మారథాన్ రేపటి నుంచి ప్రారంభం కానుంది. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని 27, 28 తేదీల్లో నిర్వహించన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం బంజారాహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎండిసి చైర్మన్ సుమిత్‌దేబ్, ఇండియన్ ఔత్సాహియ బాక్సర్ నిఖత్ జరీన్, ఐడిఎఫ్‌సి నారాయణ టివిలతో కలిసి ఫినిషర్స్ మెడల్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే ఈరన్‌లో నగరంతోపాటు దేశవిదేశాలకు చెందిన రన్నర్లు సుమారు 15వే లమంది పాల్గొంటారని తెలిపారు. 27న శనివారం 5కెరన్, మారథాన్, ఆగస్టు 28 ఆదివారం 10కెరన్ హాఫ్ మారథాన్, ఫుల్‌మారథాన్‌లు ఉంటా యని పేర్కొన్నారు. ఉదయం 5గంలకు ఫుల్ మారథాన్, ఉదయం 6గంటలకు ఆఫ్ మారథాన్ (పీపుల్స్ ప్లాజా, నెక్లెస్‌రోడ్‌నుంచి), మాదాపూర్ లోని హైటెక్స్ నుంచి ఉదయం 7గంటలకు 10కెరన్ ప్రారభమవుతాయని తెలిపారు. మారథాన్ మార్గం నగరంలోని అత్యంత ప్రధాన ప్రాంతాలైన హుస్సేన్ సాగర్, రాజ్‌భవన్ రోడ్, కేబీఆర్ పార్కు, జూబ్లీహిల్స్ రోడ్ నెం.45, దుర్గంచెర్వు, కేబుల్‌బ్రిడ్జి, బయో డైవర్సిటీ జంక్షన్ మీదుగా వెళ్ళి గచ్చిబౌలి స్టేడియంలో ముగుస్తుం దని తెలిపారు.

మెడల్స్ ఆవిష్కరించిన బాక్సర్ నిఖత్ జరీన్

ఫీజు బకాయిలు విడదల చేయాలి

పెరిగన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు పెంచాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

సైఫాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : ఫీజుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, స్కాలర్‌షిప్‌ల రేట్లును పెంచాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు గురువారం రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్ కార్యాలయాలను ముట్టుడించారు. బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ ఇచ్చిన పిలుపు మేరకు వివిధ కళాశాలలు, స్కూల్స్‌కు చెందిన అనేక మంది విద్యార్థులు ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొంత మంది విద్యార్థులు రోడ్డుపైన కార్యాలయాలలోకి చోచ్చుకుని వెళ్ళేందుకు ప్రయత్నించారు. మరి కొంత మంది వాహనాలను అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఫీజుల బకాయిలను విడుదల చేయకుండా, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్‌ల రేట్లను పెంచకుండా 14 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు 3300 కోట్లు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను పూర్తి ఫీజులు చెల్లించాలని తీవ్రంగా వత్తిడీ చేస్తున్నాయని, తరగతుల నుంచి బయటకు పంపిస్తున్నాయని, కోర్సులు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా వేదింపులకు గురిచేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మానసిక ఆందోళన చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేద వర్గాలు చదువుకుంటే సంపన్న వర్గాల పాలన అంతం అవుతుందనే పాలకులు ఫీజులు చెల్లించడం లేదని చదువు ద్వారా పేద కులాల్లో చైతన్యం వచ్చి రాజ్యాధికారం దిశగా ఉద్యమాలు వస్తాయని భయపడుతున్నాయని చెప్పారు. ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసి ఎ, పి జి, డిగ్రీ, ఇంటర్ తదితర కోర్సులు చదివే బిసి విద్యార్థుల మొత్తం ఫీజుల పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ఎస్సీ, ఎస్టీ, మైనార్టి విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగానే బిసి, ఇబిసి విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలతోపాటు అన్ని ధరలు విపరీతంగా పెరిగాయని, పెరిగన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ధరలను పెంచాలని, కళాశాలల విద్యార్థులకు ఏడాదికి 20 వేల రూపాయల స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు 1500 నుంచి 3 వేలకు, పాఠశాల హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుంచి రెండు వేలకు పెంచాలని, బిసిల జనాభా ప్రకారం అదనంగా మరో 120 మరొ 120 బిసి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, సి.రాజేందర్‌ముదిరాజ్, చంటిముదిరాజ్, ఉదయ్‌నేత, జి.అనంతయ్య, దీపికాబిల్లా, విజయ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

చిన్నారుల్లో 'వైరల్ ఫీవర్స్'

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పెరిగిన ఓపి
డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లక్షణాలతో ఆసుపత్రుల బాట
నిలోఫర్‌లో రోజుకు 500లకుపైగా ఓపి
వాతావరణంలో మార్పులే కారణమంటున్న వైద్యులు

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : కొద్దిరోజులుగా వాతావరణం మారిపోయింది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురవడం, వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా పెద్దలతోపాటు చిన్నారులను వైరల్ ఫీవర్స్ వెంటాడుతున్నాయి. తాజాగా చిన్నపిల్లల ఆసుపత్రిగా పేరుగాంచిన నీలోఫర్‌లో ఒపి కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. గత నెలలో 250 నుంచి 300లవరకు పిడియాట్రిక్, గైనిక్ కేసులు ఎక్కువగా ఉండేవి. అయితే ఇటీవల ఆకేసులు రెండింతలుగా నమోదువుతన్నాయి. ఎందుకంటే ఏడాదిలోపు చిన్నారుల నుంచి ఏడేళ్లలోపు వరకు చిన్నారులకు జ్వరం వస్తే ఖచ్చితంగా నిలోఫర్‌కు రావాల్సిందే ..ఈనేపథ్యంలో ఇటీవల చిన్నారుల్లో డెంగ్యూ, మలేరియా ,టైఫాయిడ్ లక్షణాలతో ఆసుపత్రికి వస్తున్నారు. దీంతో ఇటీవల ఒపి సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. ఒక్కోరోజు 500నుంచి 600లుగా ఒపి కేసులు నమోదువుతున్నాయి. అలాగే ఫీవర్ ఆసుపత్రిలోనూ రోజూ 700వరకు ఒపి కేసులు నమోదైతే అందులో చిన్నపిల్లలు, విద్యార్థులు దాదాపు 150 నుంచి 200మంది ఉంటున్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జర్వంతోపాటు తలనొప్పి, వంటి లక్షణాలతో బాదపడుతున్నారు. వీటితోపాటు ప్రధాన ఆసుపత్రులైన గాంధీ, ఉస్మానియాలతోపాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుత్రుల్లో బాధితుల సంఖ్య పెరిగిపోతుంది. ఇంట్లోని కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి ఫీవర్ వస్తే ఇంటిల్లిపాది జ్వరం బారిన పడుతున్నారు. అయితే ఆస్పత్రులకు వస్తున్న బాధితుల్లో జలుబు, తలనొప్పి, జర్వంతో పాటు ఒళ్లు నొప్పులు కూడా ఉంటున్నాయి. దీంతో ఈలక్షలణాలు చూసి డెంగీ, చికెన్‌గున్యా, మలేరియాగా అనుమానించి వ్యాధి నిర్ధార ణ పరీక్షలు చేస్తున్నారు. తీరా రిపోర్టుల్లో నెగెటివ్ రావడం ..వైరల్ ఫీవర్ అని తెలుతుండటం ఆయోమయానికి గురిచేస్తుంది. డెంగీ,చికెన్ గున్యాలో కనిపించే లక్షణాలే సాధారణ వైరల్ ఫీవర్ కనిపించడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు : దోమలు వృద్ధి చెందకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. వీటి కాటు బారిన పడకుండా చూసుకోవడం అన్నింటి కంటే చాలా కీలకం. బయటకు వేళ్లేటపుడు కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేసుకోవాలి. ఇంటి కీటికీలు, తలుపులకు దోమలు రాకుండా జాలీలను అమర్చుకోవాలి. చీకటి పడే సమయంలో కిటీకీలు, తలుపులు తెరిచిఉండకుండా చూడాలి. ఇంట్లో ఉండే కూలర్లు, పూలకుండీల్లో తరచూ నీళ్లు మార్చాలి. వారానికి ఒకసారి పూర్తిగా ఎండిపోయే విధంగా చూడాలి. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికిగుంటలు, కొబ్బరి చిప్పలు, తాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు లేకుండా చూడాలి. ఇందులో నీరు నిల్వ ఉంటే డెంగీ దోమలు పెరగడానికి కారణమవుతాయి. వ్యక్తిగత పారిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత అన్నిటి కన్నా ముఖ్యం. బయట నుంచి ఇంట్లోకి వచ్చేటపుడు కాళ్లు, చేతులు సబ్బుతో కడుక్కోవడం మేలు. ప్రతి రోజూ వేడి ఆహారం తీసుకోవాలి. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు విష యంలో జాగ్రత్తగా ఉండాలి. చిన్న పాటి జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి తది తర లక్షణాలు ఏర్పడిన వెంటనే వైద్యుని తప్ప నిసరిగా సంప్రదించాలి.

ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్

అఫ్జల్‌గంజ్, ఆగస్టు 25, ప్రభాతవార్త : ఓవర్గంపై వివాదాస్పద వ్యాఖ్యాలు చేశారంటూ పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు మేరకు గోషామహాల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్ట్ చేశారు. పోలీసులు గురువారం ఉదయం షాహినాయత్‌గంజ్, మంగళ్‌హాట్ పోలీసులు 41ఏ సిఆర్‌పిసి నోటిసులు ఇచ్చారు. కొద్ది సేపటికి రాజాసింగ్ ఇంటికి పోలీసు బలగాలు చేరుకుని అరెస్ట్ చేశారు. ముందు జాగ్రత్త చర్యగా అవాంచనీయ సంఘ టనలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీ సుకున్నారు. రాజాసింగ్‌ను చర్లపల్లి జైల్‌కు తరలించడంతో వెంటనే రాజాసింగ్ అభిమానులు ముఖ్య మంత్రి కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, అబిడ్స్, మంగళ్‌హాట్, హాబీబ్‌నగర్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పికెట్లు ఏర్పాట్లు చేశారు.

బేగంబజార్ : రాజాసింగ్ అరెస్టు సందర్భంగా బంద్ దృశ్యం

ఈ నెల 30 నుంచే తొలిమెట్టు

- 1-5 తరగతి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపే లక్ష్యం
- తొలుత పాఠశాలల్లో ప్రారంభించి ఏడాదంతా అమలు
- ఇందు కోసం ఉపాధ్యాయులకు మూడు విడతలుగా శిక్షణ
- కార్యాచరణ రూపొందించిన డిఈవోలు

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : పాఠశాల విద్యలో ప్రాథమిక దశ పునాది వంటిది. ఈ దశలోని విద్యార్థులకు వారి తరగతులకు సంబంధించిన సామర్థ్యాలను సాధించగలిగినప్పుడే పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య సాకారం అవుతుంది. కానీ కరోనా లాక్‌డౌన్, ఆన్‌లైన్ క్లాసులు తదితరాల నేపథ్యంలో తదనంతరం వారి సామర్థ్యాలు పూర్తిగా పడి పోయాయి. దీనిని అధిగమించేందుకు పాఠశాల విద్యా శాఖ తొలి మెట్టు పేరుతో ఒక కార్యక్రమాన్ని తీసుకుంది. తొలి మెట్టు రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 23 వేల పాఠశాలల్లోని 11, 24,565 మంది విద్యార్థులకు అమలు చేయనుంది. వీరిని చక్కగా తర్పీదు చేసేందుకు గాను 52వేల 708 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. అనంతరం వీరంతా తొలిమెట్టు ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమ యాక్షన్‌ప్లాన్‌ను పాఠశాల విద్యాశాఖ అధికారులు సిద్ధం చేశారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 వేల పైచిలుకు బడుల్లోని చిన్నారులకు కనీస సామర్థ్యాలను సాధించేలా అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రేటర్ పరిధిలో ఇలా ..కాగా ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల ప్రమాణాలు పెంచే దిశగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించినట్లు ఇటీవల తల్లిదండ్రుల నుండి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ ఈ మేరకు దిద్దుబాటుకు యత్నిస్తోంది. చిన్నారులు ముఖ్యంగా మూడు, నాలుగు తరగతుల విద్యార్థులు చదవడం రాయడం తో పాటు గణితంలో కూడికలు తీసివేతలు గుణకారం భాగాహారం లెక్కలు చేయడంలో కనీస పరిజ్ఞానం లేనట్లుగా గుర్తించారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పరిస్థితి మరింత దిగజారుతుందని విద్యాశాఖ అధికారులు గుర్తించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంపెందించేందుకు తొలి మెట్టు పేరుతో ఆగస్టు 30 నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ఇందుకోసం మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలలోని పలు పాఠశాలల్లో కనీసం మూడు నాలుగు రోజుల పాటు ఉపాధ్యాయులకు ఎండిఓ కార్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నారు. మండలానికి కనీసం ఎనిమిది ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన జిల్లా స్థాయి ఆర్‌బిలను కీ రీసోర్స్ పర్సన్లు (కెఆర్‌బి)గా వ్యవహరిస్తారు. కేఆర్‌బిలు ప్రతి మండలం నుంచి ఎంపిక చేసిన ఆర్‌బిలకు తర్పీదును ఇవ్వనున్నారు. ప్రతి మండలం నుంచి తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియంకు చెందిన ఎనిమిది మంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పించనున్నారు. ఈ నెల 26 నుండి మూడు రోజుల పాటు వీరికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఆగస్టు మాసంలో ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం కేవలం ఒకటి రెండు నెలలకే పరిమితం చేయకుండా విద్యా సంవత్సరం ఏడాది పొడవునా ఈ కార్యక్రమాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా శాఖ అధికారులు భావిస్తున్నారు.

మూడు విడతలలో శిక్షణ : ఇందులో భాగంగా గ్రేటర్‌హైదరాబాద్ జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లో టీచర్లకు మూడు విడుతలలో శిక్షణ ఇస్తారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తప్పని సరిగా కూడికలు తీసివేతలు గుణకారం భాగాహారం వంటి చిన్న చిన్న లెక్కలను చేసేందుకు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఇచ్చిన తర్పీదును పరి శీలించేందుకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సర్‌ప్రైజ్ విజిట్ కూడా చేసే ఛాన్స్‌లు ఉన్నాయంటు న్నారు.

క్లాస్‌కు ఒక టీచర్ ఉండేలా చేస్తే మంచిది : పర్వతరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి

తొలి మెట్టు కార్యక్రమం మంచిదే అయినా ఉపాధ్యాయులపై పని భారం మరింత పెరిగింది. ఒక టీచర్‌కు ఐదు సబ్జక్టులు ఉంటాయి. 12 లెస్సన్ ప్లాన్ చేయిస్తున్నారు. మూడు, నాలుగు, ఐదో తరగతు లకు బోధన లో సరిపడా సబ్జక్టులు బోధించడానికి ముందగా ఉపాధ్యాయుల సంఖ్యను పెంచుకుంటే మంచిది. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాల స్థాయి ఉపాధ్యాయులనే వర్క్ అసెస్‌మెంట్ పేరుతో ఉన్నత తరగతులకు బోధన చేయిస్తోంది సర్కారు. అలా కాకుండ తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూస్తే మంచి ఫలితాలు వస్తాయి.

కళాశాల భవనంపై నుంచి పడ్డ విద్యార్థికి గాయాలు

ఎల్.బి.నగర్, ఆగస్టు 25, ప్రభాతవార్త : ఓ విద్యార్థి భవన్ కళాశాల భవనం పైనుంచి కింద పడిన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కొత్తపేటలోని విజన్-40 జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న నందు(17) అనే విద్యార్థి కళాశాల రెండవ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. రెండవ అంతస్తు నుంచి పడిపోయిన ప్రమాదంలో విద్యార్థి కాలు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయం అయింది. పోలీసులు, విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా రామగుండం పట్టణానికి చెందిన నందు కొత్తపేట టెలిఫోన్ కాలనీలోని విజన్-40, విద్యా ప్రాంగణ్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదుతున్నాడు. రెండు రోజుల క్రితం కళాశాలకు వచ్చాడు. కాగా గురువారం ఉదయం రెండవ అంతస్తులోని గ్రిల్స్ సపోర్ట్ చేసుకుని నిలబడి ఉండగా గ్రిల్స్ ఊచలు ఊడిపోయి కింద పడిపోయాడు. ఉదయం తినకపోవడం వల్ల కళ్ళు తిరిగి కూడా పడిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. కిందపడిపోయిన నందు తలకు, కాలుకు గాయలు కావడంతో సమీపంలో ఉన్న ఓమ్ని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం నందు ఆరోగ్యం నిలకడగానే ఉంది. కళాశాల నిర్వాహకుల సమాచారం మేరకు చైతన్యపురి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

కళాశాల వద్దకు చేరుకున్న పోలీసులు

నిబధంనలు అతిక్రమించడం వల్లె ప్రమాదాలు : సరైన రక్షణ ప్రమాణాలు, ప్రబుత్వ నిఘా లేక పోవడం వల్లే విద్యార్థి ప్రమాదానికి గురయ్యాడని ఆర్కే పురం డివిజన్ బిజెపి నాయకులు కళాశాల నిర్వాహకుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రబుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి కళాశాల యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నప్పటికీ ప్రబుత్వం చర్యలు తీసుకోవడం లేదని దీంతో విద్యార్థులు అవుతున్నారని ఆయన వ్యక్తం చేశారు.

సేల్స్‌మెన్ దృష్టి మరల్చి చీరల దొంగతనం
బంజారాహిల్స్ పిఎస్ పరిధిలో ఘటన

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : ఒకగ్రూప్ మహిళలు కంచిపట్టు చీరలు చూపించాలని సేల్స్‌మెన్‌ను కోరగా ఆయన వాటిని చూపిస్తుండగా కొద్దిసేపటికే మరోగ్రూప్ మహిళలు అక్కడికి వచ్చి సాధార చీరలు చూపించాలని కోరారు. సదరు సేల్స్‌మెన్ అటువైపు వెళ్లగానే కంచిపట్టు చీరలు చూస్తున్న మహిళలు వాటిని చాకచక్యంగా దొగిలించారు. సేల్స్‌మెన్ ఇటువచ్చిన కొద్దిసేపటికే సాధా చీరలు చూపిస్తున్న మహిళల బృందం సేల్స్‌మెన్ కళ్లు గప్పి చీరల్ని మూటలో వేసుకున్నారు. ఈబృం దం వెళ్లిపోయిన తర్వాత చీరల స్టాక్ చూడగా తక్కువగా కనిపించడంతో సిసిపుటే జీ పరిశీలించగా సేల్స్‌మెన్ దృష్టి మరల్చి ఈరెండు బృందాలు చీరలు దొగిలించినట్లు గుర్తించారు. దీంతో షోరూం యజమాని తిరుమల రఘురాం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

గాంధీఆస్పత్రిలో సృహలో ఉండగానే రోగికి అరుదైన ఆపరేషన్

సికింద్రాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : గాంధీ ఆస్పత్రిలో అరుదైన డాక్టర్‌లు అరుదైన శస్త్రచికిత్సను జరిపారు. రోగి సృహలోనే ఉండగా మేదడులోని కణితి ని (ట్యూమర్)తోలగించారు. న్యూరోసర్జరీ, అనేస్తేషియా విభాగానికి చెందిన డాక్టర్‌లు కలిసి విజయవంతంగా ఆపరేషన్ జరిపారు. రోగి డాక్టర్‌లతో మాట్లాడుతూ, సినిమా చూస్తుండగానే దాదాపు రెండు గంటల పాటు మెదడులోని కణితిని క్రెనియటోమి ఆపరేషన్ జరిపి తొలగించారు. ఈ ఆపరేషన్‌లో న్యూరోసర్జరీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో డాక్టర్ ప్రతాప్ కుమార్, డాక్టర్ నాగరాజు, అనేస్తేషియా విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సారయ్య, డాక్టర్ ప్రతీక్ష, డాక్టర్ అబ్బయ్య, పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్యులు డాక్టర్ కిరణ్, డాక్టర్ గిరీష్,డాక్టర్ యామిని, డాక్టర్ స్పూర్తి, స్టాఫ్ నర్సులు సిస్టర్ రాయమ్మ, సవిన, రజిని, సుమా, వార్డుబాయ్స్ నవీర్, వెంకన్నలు పాల్గొన్నారు.

రోగికి క్రెనియటోమి ఆపరేషన్ చేస్తున్న వైద్యులు

హైదరాబాద్ పాతబస్తీ ప్రశాంతం

- అన్ని ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

చార్మినార్, ఆగష్టు 25, ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ప్రశాంతమైన వాతావరణం నెలకుంది. ఎమ్మెల్యే రాజాసింగ్ వివాద స్పద వ్యాఖ్యలకు నిరసనగా రెండు రోజుల పాటు పాతబస్తీలోని పలు ప్రాంతాలలో నిరసన ర్యాలీలు జరిగిన విషయం విధితమే. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు పాతబస్తీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ లేదు.ఎప్పటి మాదిరిగానే దుకాణాలు, షాపులు తెరిచి ఉన్నాయి. కాగా ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం అర్ధరాత్రి చార్మినార్ సమీపంలోని శాలిబండ చౌరస్తా వద్ద దాదాపు అరవై మంది నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు నిరసన వ్యక్తం చేస్తున్న వారిని చెదర గొట్టారు. ఈ సంఘటనలో హుస్సేనీఆలం పోలీసులు ఇరవై మందిని అదుపు లోకి తీసుకున్నారు. గురువారం ఉదయం పోలీసులు స్వంత పూచీకత్తుపై వారిని విడిచి పెట్టారు. ఈ సంఘటన మినహా పాతబస్తీలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోక పోవటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం చారిత్రక మక్కామసీదులో జరగనున్న సామూహిక ప్రార్ధనలు సందర్భంగా ముందు జాగ్రత్తగా పాతబస్తీలో దక్షిణ మండలం పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఎటువంటి పుకార్లను నమ్మవద్దని చార్మినార్ ఎసిపి బిక్షంరెడ్డి కోరారు. పాతబస్తీలోని షాపులు రాత్రి ఎనిమిది గంటలకు మూసివేశారు. ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్ సందర్భంగా పాతబస్తీలో ని పలు ప్రాంతాలలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

పతిష్టాత్మక విద్యాసంస్థ, పాతబస్తీలోని ప్రభుత్వ సిటీ కళాశాల

చార్మినార్, ఆగష్టు 25, ప్రభాతవార్త : భారతదేశంలోనే ప్రతిష్టాత్మక విద్యాసంస్థ, పాతబస్తీలోని ప్రభుత్వ సిటీ కళాశాల అని, ఈ కళాశాల అంతర్జాతీయ స్థాయి ప్రముఖులను, విద్యావేత్త లను, సామాజిక వేత్తలను అందించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గురువారం సిటీ కళాశాలలో నిర్వహించిన సిటీ కళాశాల శత వసంతాల వేడుక మెగా ఫెస్ట్ 2022 ప్రారంభోత్సవ సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ మాట్లాడుతూ ప్రభుత్వ సిటీ కళాశాలలో చదువుకోవటం మధురమైన అనుభూతి అన్నారు.మత సామరస్యానికి,సమైక్య భావనకు హైదరాబాద్ కేంద్రమని సిటీ కళాశాల అందుకు ప్రేరణగా నిలిచిందని ఆయన తెలిపారు.సమాజంలోని ఏ రంగంలో చూసిన సిటీ కళాశాల పూర్వ విద్యార్దులు కనిపిస్తారని కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కళాశాల విద్యాశాఖ కమీషనర్ నవీన్ మిత్తల్ అన్నారు.ఇటీవల లండన్‌లో జరిగిన 2022 కామన్‌వెల్త్ క్రీడలలో కాంస్య పతకం సాధించిన కళాశాల విద్యార్దినీ బేబీరెడ్డి ఆయన అభినంధించారు.వందేళ్ల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ సిటీ కళాశాలకు 100 గదులలలో కొత్త భవ నిర్మాణానికి అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని ఆయన తెలియజేశారు.కళాశాల విద్యార్దులు పావనీ,శ్వేత,సౌమ్యులు ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను కళాశాల విద్యాశాఖ కమీషనర్ నవీన్ మిత్తల్ ప్రారంభించి వారిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం శాసన సభ్యులు ముంతాజ్ అహ్మద్ ఖాన్,ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డి.రవీందర్,తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బాల భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ ఐజాజ్ సుల్తానా, సీనియర్ అధ్యాపకులు డా.ఇ.యాదయ్య,డా.రత్న ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి న

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

తార్నాక, ఆగస్టు 25, ప్రభాతవార్త : జిహెచ్ఎంసీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో వివిధ పనులు చేసి నెలలు గడుస్తున్నా తమకు బకాయిలు ఉన్న బిల్లులను చెల్లించడంలేదని పేర్కొంటూ సికింద్రాబాద్ కాంట్రాక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు గండి కోట ఆనంద్‌కుమార్ ఆద్వర్యంలో పలువురు కాంట్రాక్టర్లు జోనల్ కమీషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వీరికి మద్దతుగా జిహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు రామ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురెందర్ సింగ్ వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల నుంచి నేటి వరకు తాము పనులు చేసినా తమకు బిల్లులు రాక తమ కుటుంబ పోషణ బారమైందని, తమ వద్ద పని చేసిన వారికి డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని వారు వినతిపత్రంలో పేర్కొన్నట్లు చెప్పారు. కోవిడ్ సమయంలో కూడా తాము పనులు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి. విజయ్‌కుమార్, కోషాదికారి వీరయ్య, ఎస్. శ్రీనివాస్, జి.రమేష్, దుబాయ్ నర్సింహ్మ, ఆర్.యాదయ్య, వెంకటేష్, ఎం.రాజు పలువురు పాల్గొన్నారు.



జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కాంట్రాక్టర్లు

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి
- కార్పొరేటర్ కొంతం దీపిక

అడ్డగుట్ట, ఆగస్టు 25, ప్రభాతవార్త : ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలి మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లి ఎరుకల బస్తీలోని ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన ఛండీ హోమం పూజా కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. మానసిక వికలాంగులను చిన్నచూపు చూడకుండా వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలన్నారు. శ్రావణ మాసంలో అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కపిల్ రాజ్, రాజ్‌గోపాల్, మల్లేశ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారేడ్‌పల్లిలోని అమృత వర్షిని డెప్‌అండ్ డమ్ విద్యార్థులకు అన్నదానం చేశారు.

డెప్ అండ్ డమ్ విద్యార్థులతో కార్పొరేటర్ కొంతం దీపిక

దళిత సంఘం సభ్యులతో సమావేశం

దుండిగల్, ఆగస్టు 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌కు చెందిన దళిత సంఘం నేతలు గురువారం మేడ్చల్ జిల్లా తెరాస అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ పలు సమస్యలను పరిష్కరించాని విన్నవించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందిచిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, భౌరంపేట్ పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టయ్య, బైండ్ల గోపాల్, బాల కృష్ణ, రమేష్, పోచయ్య, యాదయ్య, నారాయణ, గోపాల్ సురేష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దళిత సభ్యులతో సమావేశమైన శంభీపూర్ రాజు

కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి తరళిన టీఆర్ఎస్ నేతలు

నార్సింగి, ఆగస్టు 25, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నూతన భవన ప్రారంభోత్సవంకు గండిపేట్ మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. స్వయంగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగనుండడంతో నార్సింగి, మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. గండిపేట్ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రామేశ్వరం నర్సింహ్మ, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో టీఆర్ఎస్ శ్రేణులు వెళ్లారు. సీఎం సభకు వెళ్లిన వారిలో సీనియర్ నేతలు గొల్ల నాగేష్ యాదవ్, పత్తి శోభారాజు, హరిశంకర్, వెంకటేష్, కార్పోరేటర్ పత్తి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. అలాగే మణికొండ మున్సిపల్ నుంచి ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు బుద్ధోలు శ్రీరాములు, నాయకులు కుమార్‌లు కూడా కలెక్టరేట్ భవన ప్రారంభానికి వెళ్లారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నుంచి మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్‌ల నాయకత్వంలో సహకార సంఘం చైర్మన్ రాందాస్, సీనియర్ నేతలు నాగరాజు, సుమన్‌గౌడ్, పాండు, మలాకిరత్నంలతో పాటు కార్పోరేటర్ సాగర్‌గౌడ్ తదితరులు జై తెలంగాణ... జైజై తెలంగాణ... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ కొంగరకలన్‌కు పది బస్సులు, 40.కార్ల ర్యాలీతో తరలి వెళ్లారు.

సభకు తరలి వెళ్తున్న టీఆర్ఎస్ నాయకుల దృశ్యం

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే శిక్ష తప్పదు

సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 25, ప్రభాతవార్త : విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే శిక్ష తప్పదని ఏసిపి శంకర్‌రాజు పేర్కొన్నారు. గురువారం బేగంపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బోయినపల్లిలోని పల్లవి స్కూల్‌లో విద్యార్తులకు ట్రాఫిక్ నిబంధనలపై బేగంపేట ట్రాఫిక్ ఏసిపి శంకర్‌రాజు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడిపించరాదని, అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. హెల్మెట్‌లు ధరించేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సూచించాలని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు శిక్ష జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రతీ విద్యార్థి ట్రాఫిక్ నియ మ నిబంధనలపై అవగాహ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, పలు వురు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎసిపి శకంర్‌రాజు

నిరంతర ప్రజా సేవకుడు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్‌రావు

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 25, ప్రభాతవార్త : దైవచింతనతో పాటు నిరంతరం ప్రజా సేవకుడు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు అని ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ కొనియాడారు. గురువారం వివేకానందనగర్ కాలనీలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో దివంగత నేత వడ్డేపల్లి నర్సింగరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ధాతృత్వంతో శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయం చుట్టూ వేసిన షెడ్‌ను కార్పోరేటర్ రోజదేవి రంగారావుతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరికెపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయం చుట్టూ వేసిన షెడ్‌ను నిర్మించడం గొప్ప విషయమని, ఈ సందర్భంగా రాజేశ్వరరావును ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. దివంవగత వడ్డేపల్లి నర్సింగరావు నిరంతరం దైవచింతనతో ఉంటూ నిస్వార్థంగా ప్రజా సేవ చేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పాటుపడాలని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ రంగారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, సంజీవరెడ్డి, పెద్ద భాస్కర్‌రావు, రాంచందర్, హిమగిరి తదితరులు పాల్గొన్నారు.

షెడ్‌ను ప్రారంభించిన గాంధీ, రాజేశ్వరరావు

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : సి.పి. ఆనంద్

కంటోన్మెంట్, ఆగస్టు 25, ప్రభాతవార్త : శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను అదుపు చేయడంలో, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్‌ను నగర పోలీసు కమిషనర్ సి.వి. ఆనంద్ రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ అభినందనలు తెలియజేశారు.

గిరిజామనోహర్‌బాబుకు డా. దేవులపల్లి రామానుజరావు సాహితీ పురస్కార ప్రదానం

నాంపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : డా. దేవులపల్లి రామానుజరావు 105వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తు గురువారం ఉదయం బొగ్గుల కుంట పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన జయంతి కార్యక్రమంలో ప్రముఖ విమర్శకుడు గన్నమరాజు గిరిజామనోహర్‌బాబుకు డా. దేవులపల్లి రామాను జరావు సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేసింది. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షత వహించి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు తదితర సాహితీవేత్తలతో కలిసి గిరిజామనోహర్‌బాబును ఘనంగా సత్కరించి సాహితీ పురస్కారంతో పాటు 25వేల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరిం చారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ దేవులపల్లి రామానుజరావు సారస్వ త పరిషత్తు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలకు ఎదురులేని నాయకుడుగా ఉంటూ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సుదీర్ఘ కాలం సెనేట్, సిండికేట్ సభ్యుడుగా, కొంతకాలం ఇన్‌చార్జ్ ఉపాధ్యక్షుడుగా వ్యవహరించి అభివృద్ధి పథంలో నడిపించడంలో తనవంతు పాత్ర పోషించారన్న ఆయన సారస్వత పరిషత్తును వజ్ర సంకల్పంతో నిలబెట్టిన మహానుభావుడని కొనియాడారు. డా. జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో 1944 లో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షుడుగా ఉన్న కాలంలో సారస్వత పరిషత్తులో సభ్యుడుగా ప్రవేశించిన దేవులపల్లి రామానుజరావు 5 దశాబ్దాలపాటు సారస్వత పరిషత్తు అభివృద్ధి లో సర్వంతానై అవిరళ కృషిచేశారని తెలిపారు. ప్రతీయేటా ఆగస్టు 25న ఆయన జయంతిని జరుపుతూ సాహితీమూర్తికి రామానుజరావు పేరిట ప్రతిష్టాత్మక సాహిత్య పురస్కారం అందజేస్తున్నట్లు వివరించారు. చివర గా పురస్కార స్వీకర్త గిరిజామనోహర్‌బాబు దేవులపల్లి రామానుజరా వు పచ్చతోరణం కావ్యంపై ప్రత్యేక ప్రసంగం కావించారు.

గిరిజామనోహర్‌బాబును సత్కరిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, రామారావు తదితర అతిథులు

రాజాసింగ్ శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : అనుచిత వ్యాఖ్యలు చేసి రాష్ట్రంలో అలజడి సృష్టించిన బిజెపి శాసన సభ్యుడు రాజాసింగ్ శాసనసభ సభ్యత్వం రద్దు చేయడంతోపాటు రాష్ట్ర బహిష్కరణ చేయాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఎప్పుడూ శాంతి ఉండాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ కోరుకోవడం లేదన్నారు. ప్రశాంత వాతావరణం ఉన్న రాష్ట్రంలో మతచిచ్చు పెట్టాలని బిజెపి చూస్తుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రాజాసింగ్ మొదటినుంచి సమాజంలో విషం చిమ్ముతున్నాడని, గతంలో కొంతమంది ప్రజలకు చెందిన ఆహారపు అలవాట్ల విషయంలో అలాగా మాట్లాడారని గుర్తుచేశారు. మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసే వ్యక్తి రాజాసింగ్ అని ఆయన ఎప్పుడు మతం గురించే మాట్లాడతారని ఏరోజు నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. ఈసమావేశంలో బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్, జేఏసీ నేతలు కొమ్ము తిరుపతి, సురేందర్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గజ్జెల కాంతం, నరేందర్‌గౌడ్

రాజ్యాధికారమే లక్ష్యంగా బిసి జెఏసి ఆవిర్భావం
- రాష్ట్ర చైర్మన్‌గా రాచాల యుగంధర్‌గౌడ్ ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో బిసి రాజ్యాధికారమే లక్ష్యంగా బిసి పొలిటికల్ జేఏసీ ఆవిర్భ వించింది. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి మండల్ 104 వ జయంతి సందర్భంగా బిసిల స్థితి గతులు భవిష్యత్ కార్యాచరణ అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిసి మండల్ చిత్రపటానికి నివాళ్లు ర్పించారు. ఈసమావేశంలో రాష్ట్రంలోని దాదాపు 80కులసంఘాల నాయకులు పాల్గొని బిసిపొలిటికల్ జేఏసిని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా వనపర్తి జిల్లాకు చెందిన రాచాల యుగేందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ సంఘాల ద్వారా బిసిల సంక్షేమం కొరకు పనిచేయడం జరిగిందని ప్రస్తుత తరుణంలో రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయడం కొరకే బిసి పొలిటికల్ జేఏసీ పనిచేయాలన్నారు. అనంతరం చైర్మన్ యుగేందర్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పొలిటికల్ జేఏసి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిసిలకు తరతరాలుగా అన్యాయం జరుగుతుందని, కలిసి కట్టుగా ఉండకపోతే చట్టసభోల్ల బిసిలు అడుగు పెట్టలేరన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిల జనాబా దామాషా ప్రకారం ఎంపి, ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కబిసి నాయకుడు జేఏసీకి మద్దతివ్వాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే టికెట్లు ఇవ్వాలని లేనిపక్షంలో బిసి పొలిటికల్ చేఏసి తరపున అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకుంటామన్నారు. ఈసమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్, బిసి దళ్ జాతీయ అధ్యక్షులు కుమారస్వామి, కల్లుగీత సంఘాల జేఏసీ చైర్మన్ బాలరాజుగౌడ్, దూదేకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సత్తార్ సాహేబ్, బిసి రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బైరు శేఖర్, రామ్మూర్తి గౌడ్, విద్యార్థిసంఘం అధ్యక్షులు నరేష్‌చారి, పాలూరు రామకృష్ణ, మహిళాసంఘం అధ్యక్షుఉరాలు గంగపురం పద్మ సెంట్రల్ యూనివర్సిటీ ఓబిసి అధ్యక్షులు శివ, మధులత, భీమన్ననాయుడు, బాలరాజు, శేఖర్, హారతి, మహేందర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ యుగేందర్‌గౌడ్ తదితరులు

సిపిఐ నగర కౌన్సిల్ సభ్యుడిగా వెంకటస్వామిగౌడ్

చిక్కడపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : సిపిఐ హైదరాబాద్ నగర కౌన్సిల్ సభ్యుడిగా బి.వెంకటస్వామిగౌడ్ ఎన్నికయ్యారు. నగరంలో జరుగుతున్న పార్టీ 23వ మహాసభల్లో ప్రస్తుతం ముషీరాబాద్ నియోజకవర్గం కమిటీ కన్వీనర్‌గా కొనసాగుతున్న వెంకటస్వామిగౌడ్‌కు నగర కమిటీ సభ్యుడిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా వెంకటస్వామిగౌడ్ మీడియాతో మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ పార్టీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల్లో సిపిఐ పార్టీ పట్ల ఆదరణ పెంచే విధంగా తన కార్యక్రమాలుంటాయన్నారు. పార్టీ తనపై నిలిపిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక వధానాలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

అన్నదానం చేస్తున్న యుగంధర్ రెడ్డి తదితరులు

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

కంటోన్మెంట్, ఆగస్టు 25 ప్రభాతవార్త : ఆకలి మంటలతో అలమటిస్తున్న పేద ప్రజలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కాంగ్రెస్ సేవాదళ్ నేత కనుకుల యుగంధర్ రెడ్డి తెలిపారు. గురువారం కంటోన్మెంట్ డైమండ్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ తన తాతగారైనా మాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్ధన్‌రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- మర్రి రాజశేఖర్‌రెడ్డి

చెక్కులను అందజేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

కంటోన్మెంట్, ఆగస్టు 25, ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్దాల నర్సింహ్మ సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి కింద మంజూరైన పి.స్వాతి, టి.నర్సమ్మ, టి.భాగయ్య, జె.సాయిరామ్, సి.హెచ్.సుమలత, సికిందర్, మీనాలకు మంజూరైన చెక్కులను గురువారం మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు ప్రభాకర్, టిఆర్ఎస్ నాయకులు ప్రవీ ణ్ యాదవ్, నవీన్, కాశీమ్, మహేశ్ పాల్గొన్నారు.

వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోండి

అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : వచ్చే మంగళవారం జరగనున్న శ్రీవినాయకచవితి పండుగను పురస్కరించుకుని డివిజన్‌లోని మండపాలకు ఏలాంటి అటంకం కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలుగా గురువారం హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సంబంధిత అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించారు. ఫారెస్ట్ అండ్ హార్టికల్చర అధికారులు, సిబ్బందితో కలిసి ఆమె మండపాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది. శ్రీవినాయకచవితి పండుగను ప్రజలు శాంతియుతంగా ఆనందాలతో జరుపుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఏలాంటి గోడవలకు తావు ఇవ్వరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, డివిజన్ నాయకులు నర్సింగ్‌ముదిరాజ్, మహేష్, సత్యనారాయణలాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశీయ భాషల్లోకి తెలంగాణ బాలసాహిత్యం తీసుకువెళ్లాలి

రవీంద్రభారతి, ఆగస్టు 25, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం నుండి దేశానికి తలమానికంగా నిలిచే బాలసాహిత్యం విరివిగా వస్తుందని, ఆ సాహిత్యాన్ని అన్ని భారతీయ భాషలతోపాటు ఆంగ్లంలోకి అనువదించి తీసుకువెళ్లేందుకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్ కృషిచేయాలని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ సూచించారు. గురువారం రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని సాహిత్య అకాడమీ కార్యాలయంలో పలువురు సాహితీవేత్తలు కె.పి.అశోక్‌కు మార్, ఎం.నారాయణశర్మ, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, జిహెచ్ఎంసి అసిస్టెంట్ కమిషనర్ డా. ఎన్.యాదగిరిరావు తదితరులతో కలిసి జూలూరు పత్తిపాక మోహన్‌ను ఘనంగా సత్కరించి మాట్లాడారు. నేటితరం బాలలకు పాఠశాల స్థాయి నుండే ప్రజాస్వామ్య భావజాలం, లౌకికతత్వాన్ని ప్రబోధించే కథలు, వైజ్ఞానిక కథలు విరివిగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. కులమత విద్వేషాలకు చరమగీతం పాడేవిధంగా బాలలను ఉద్దేశించి రచనలు చేయాలని మోహన్‌ను ఆయన కోరారు.

పత్తిపాక మోహన్‌ను సత్కరిస్తున్న జూలూరు

27న గ్లోబల్ వర్చువల్ ఎడ్యూకేషన్ ఫెయిర్

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం ఈనెల 27న సోమాజిగూడలోని యునిఎక్స్‌ఫర్ట్ కార్యాలయంలో గ్లోబల్ వర్చువల్ ఎడ్యూకేషన్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈమేరకు గురువారం రాజ్‌భవన్‌రోడ్‌లోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేనేజర్ పవన్‌తో కలిసి మాట్లాడారు. యుఎస్ఏ, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, యూరప్, ఐర్లాండ్, సింగపూర్, దుబాయ్, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి 55పైగా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. గ్లోబల్ వర్చువల్ ఎడ్యూకేషన్ ఫెయిర్‌కు విద్యార్థులు హాజరుకావడం ద్వారా స్టడీ ఆప్షన్స్, వీసా అవసరాలు, అడ్మిషన్ వివరాలు, ప్రయాణ అవసరాలతోపాటు స్కాలర్‌సిప్ ఎంపికలను నేరుగా ప్రతినిధులతో మాట్లాడి తెలుసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి, తగిన సమాచారాన్ని పొందడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పూర్తి ప్రాసెసింగ్‌ను యూని ఎక్స్‌పర్ట్ ఉచితంగా తీసుకుంటుందని పేర్కొన్నారు.

రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన కాచిగూడ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో దెబ్బతిన్న సిసి రోడ్ల స్థానంలో కొత్త రోడ్లను వేయించాలని, కొన్ని చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, మంచినీరు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బస్తీలు కాలనీలలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని భూమన్నగల్లీ లైన్‌లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, ఫాగింగ్ తదితర సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, టిఆర్ఎస్ నాయకులు బాబ్జీ, భీష్మ, డిసి వేణుగోపాల్, ఎసిపి సాయిబాబా, ఎఇ ప్రేరణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కాలేరు వెంకటేష్

ఏనాట్య ప్రక్రియకైనా ప్రజాధారణ ముఖ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : భరతనాట్యమైనా, కూచిపూడి ఐనా, కథక్ కానీ మరే ప్రాంత శాస్త్రీయ నాట్యప్రక్రియ కైనా ప్రజాధరణ ముఖ్యమని తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కనకదుర్గ నృత్యవిభావరి 4వ దశాబ్ది ఉత్సవం నిర్మల ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచార్య ఎల్లూరి శివారెడ్డి హాజరై ప్రసంగించారు. తెలుగు విశ్వవిద్యాలయం రిజి

దళిత బంధుతో లబ్ధిదారులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి - ఎమ్మెల్యే సాయన్న

అడ్డగుట్ట, ఆగస్టు 25, ప్రభాతవార్త : దళిత బంధు లబ్దిదారులు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరికొందరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. గురువారం 1వ వార్డు చిన్నతోకట్టలో నివాసం ఉంటున్న మేకల సునీత, రాజేశ్‌లకు దళిత బంధు స్కీమ్ ద్వారా మంజూరైన టెంటౌజ్‌ను ఎమ్మెల్యే సాయన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, సదానంద్ గౌడ్, అశోక్, యాదయ్య, నర్సింహ్మ, శివా, ప్రవీణ్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని లాభాల బాటలో తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

కంటోన్మెంట్, ఆగస్టు 25, ప్రభాతవార్త : ఆర్టీసి సంస్థను లాభాల బాటలో తెచ్చేందుకు డ్రైవర్లు,కండక్టర్లు, మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు సమిష్టిగా పనిచేయాలని సికింద్రాబాద్ ఆర్టీసి రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. గురువారం కంటోన్మెంట్ డిపోను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న ఆర్టీసి సంస్థను లాభాల బాటలో తెచ్చేందుకు ప్రతి ఉద్యోగి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నా రు. పర్యా వరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటి పరిర క్షణకు కృషి చేయాలన్నారు. ఇంటిని ఏ విధం గా పరిశుభ్రంగా ఉంచుకుంటామో, ఆర్టీసి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు డిపోను, గ్యారెజ్‌ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిఎం అపర్ణ కళ్యాణి, కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్), సుఖేందర్ రెడ్డి, ఎం.ఎఫ్.బాల్‌రాజ్, సూపర్‌వైజర్లు ముత్యాలు, సుందర్, నర్స య్య, శ్రీశైలం, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఆర్.ఎం.వెంకన్న తదితరులు

మండప నిర్వాహకులకు ఎటువంటి వత్తిడి కలిగించొద్దు

ధర్నాచౌక్, ఆగస్ట్ 25, ప్రభాతవార్త : గణేష్ మండప నిర్వాహకులకు పోలీసుల నుండి ఎటువంటి వత్తిడి ఎదురైనా భాగ్యనగర్ ఉత్సవ సమితి సహిచేది లేదని ముషీరాబాద్ కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం ఉత్సవ నిర్వాహక కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా కవాడిగూడలోని గోశాలలో గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పోలీసు యంత్రాంగం సమన్వయంతో సహకరించాలని కోరారు. గణేష్ మండపాల వద్ద ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే నియోజకవర్గ ఉత్సవ సమితి నెంబర్ 7799819991 కు తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు పరిమళ్‌కుమా ర్, పూసరాజు, రాంరెడ్డి, సుదాన్సు, ఆనంద్‌రావు, సందీప్, సాయికుమార్, సాయి తరుణ్, ఆకుల అభిషేక్ పాల్గొన్నారు.

గోమాతకు పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఉత్సవ సమితి నాయకులు

స్వచ్ఛఆటో కార్మికులు అధికంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు - కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగంలోని స్వచ్ఛఆటో నిర్వాహకుల అవగాహన సదస్సు కార్యక్రమం గురువారం గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ సంతోష్ కుమార్, జాయింట్ కమిషనర్ సంధ్యాలతో పాటు చీఫ్‌హెడికల్ అఫీసర్ పద్మజ, సహాయ ఆరోగ్య శాఖాధిరారి మైత్రేయి, ఎన్విరాన్‌మెంట్ స్పెషలీస్ట్ మంజుల, బిజెపి నగర నాయకులు ఎ.వినయ్ కుమార్, సిద్దగౌడ్, ఎస్ఎఫ్ఏలు, జవాన్‌లు, స్వచ్ఛఆటో కార్మికులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ పాల్గొని 'స్వచ్ఛ ఆటో' కార్మికులతో మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి వీది,బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్‌లోల ప్రతి రోజు సేకరించే తడి,పొడి చెత్త విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం పనికిరాదని అన్నారు. కార్మికులు తమ పనిని నిబద్ధతతో నిర్వహించాలని అన్నారు. ఈ విషయంలో కార్మికులకు ఎటువంటి సమస్యలున్నా వెంటనే తన దృష్టికి తీసుకువస్తే వాటిని సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజలను తడి,పొడి చెత్త సేకరణ విషయంలో కార్మికులకు లబించే డబ్బుల విషయంలో అధికారుల ఆదేశాలమేరకు తీసుకోవాలని, అలా కాకుండా అధికంగా డబ్బులు వసూలు చేస్తే ఆయా కార్మికులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న పావనీ వినయ్‌కుమార్

గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి - చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణం నిర్వహించుచుకోవాలని చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ ఏసీపీ యాదగిరి కోరారు. విధంగా మైత్రీ కమిటీ సభ్యులు, పీస్ కమిటీ సభ్యులు, స్థానిక బస్తీలు పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ముషీరాబాద్ పోలీసుస్టేషన్‌లో కోఆర్డినేషన్ సమావేశం సిఐ ఈ.జహంగీర్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ యాదగిరి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. గణేష్ నవరాత్రోత్సవాలు ముగిసేంతవరకు ఆ విధంగా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. గణేష్ మంటపాల వద్ద విధుల్లో ఉన్న పోలీసులకు మంటపాల నిర్వాహకులు సహకరించాలన్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ జారీ చేసే ఆదేశాలకు అనుగుణంగా మంటపాలను ఏర్పాటు చేయాలన్నారు. వీటిని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. విద్యుత్తు సరఫరా జరిగే ప్రాంతాల్లోనూ జాగ్రత్తలు చేపడుతూ పర్యవేక్షణ కొనసాగించాలని, దర్శనానికి వచ్చే భక్తుల భద్రతలకు పెద్దపీట వేయాలన్నారు. అంబులెన్స్, ఫైర్, అత్యవసర వాహనాలు సాఫీగా వెళ్లేందుకు వీలుగా మంటపాలను ఏర్పాటు చేయాలన్నారు. మంటపాల వద్ద రాత్రి సమయంలో తప్పనిసరిగా నిర్వాహకులు అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండడంతో పాటు అక్కడ తాత్కాలికంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకన్న, డిఎస్ఐ ఈ.శ్రీను, అదనపు ఎస్ఐ కె.సురేందర్, ఎస్ఐలు సిపి.రెడ్డి, కె.సోమశేఖర్, పి.కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఏసీపీ యాదగిరి

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ గ్రాండ్ ఫినాలే ప్రారంభం

నిజాంపేట్, ఆగస్టు 25, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని విఎన్ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2022 సాఫ్ట్‌వేర్ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే గురువారం ప్రారంభమైంది. ఈ హ్యాకథాన్‌కు ఏఐసీటీయూ నోడల్ సెంటర్ హెడ్‌గా నియమితులైన దిశాసింగ్, ప్రొడక్ట్ డిజైనర్ జునేద్ ఉజ్ జమా ఖాన్, డా పెండ్యాల కిరణ్మయి దత్, శశిధర్ పురుషోత్తమన్,విజ్ఞాన్‌జ్యోతి సంస్థ అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్‌బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దేశం నలుమూలల నుంచి సుమారు 150మంది విద్యార్థులు ఈ హ్యాకథాన్‌లో పాల్గొన్నారని నోడల్ సెంటర్ ఇన్‌ఛార్జి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.కౌసర్ నిఖత్ తెలిపారు. ఈ సందర్భంగా డా.కిరణ్మయిదత్ మాట్లాడుతూ విద్యార్థులకు సృజనత్వం అన్నిటికంటే ముఖ్యమని, ఒక సమస్యను అందరూ ఒకే విధంగా చూసినా కొత్తగా ఆలోచించే వారు త్వరగా సమస్యను పరిష్కరించగలరన్నారు. విద్యార్థులందరూ తమ సృజనత్వానికి పదును పెట్టి 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం దిశాసింగ్ మాట్లాడుతూ తాను మొదటిసారి హ్యాకథాన్ నిర్వహించినప్పటి నుంచి ఈ కార్యక్రమ నిర్వహణలో భాగస్వామిగా ఉన్నానని,విద్యార్థులు గెలుపు, ఓటములకు అతీతంగా మంచి జ్ఞాపకాలను సమకూర్చుకోవాలనిపిలుపునిచ్చారు. కళాశాల ప్రధాన అధ్యాపకులు ఆచార్య డా.సి.డి నాయుడు, సంచాలకులు ఆచార్య డా. చెన్నకేశవరావు ఏఐసిటీఈకి కృతజ్ఞతలు తెలిపారు.

సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా తిరిగి ఇ.టి.నర్సింహా ఎన్నిక

సైఫాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇ.టి.నర్సింహా తిరిగి ఎన్నికైనారు. సహాయ కార్యదర్శులుగా ఎస్.ఛాయాదేవి, బి.స్టాలిన్ ఎన్నికైనారు. వీరితో పాటు 12 మంది జిల్లా కార్యవర్గ సభ్యులుగా, 36 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇటి నర్సింహా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజల పక్షాన ఉంటామన్నారు.

ఆ ట్రైన్ వేళల్లో ఎలాంటి మార్పు లేదు

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : సికింద్రాబాద్ -గుంటూరు, కాచీగూడ- గుంటూరు, నంద్యాల - కర్నూలు సిటీ (ట్రైయిన్ నెంబర్ 17202) లోని రైలు వేళల్లో ఎలాంటి మార్పులు లేవని దక్షిణ మధ్య రైల్వే గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. రైలు వేళల్లో మార్పులు ప్రకటిస్తూ ఈ నెల 24న జారీ చేసిన పిఆర్ నెం. 490ని ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది.

సీఎంఆర్ఎఫ్‌తో ఎంతో మందికి మేలు - డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న పద్మారావుగౌడ్

తార్నాక, ఆగస్టు 25, ప్రభాతవార్త : సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార ఎంతో మంది నిరుపేదలను ఆదుకుంటున్నామని డిప్యూటీల స్పీకర్ పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో 13 మందికి రూ.5లక్షల చెక్కులను ఆయన ఇంటింటికి తిరుగుతూ లబ్దిదారులకు అందజేశారు.ఇంటింటికి తరిగి అందజేసే కార్యక్రమాన్ని 8సంవత్సరాలుగా కొనసాగిస్తున్నామని చెప్పారు.

స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పనులను పరిశీలించిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు

లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పనులను పద్మారావుగౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువనేత రామేశ్వర్‌గౌడ్, పాలకుర్ల శ్రీనివాస్‌గౌడ్, సునిల్‌ముదిరాజ్,నాగేశ్వర్‌రావుగౌడ్, టీటీయూసీ గ్రేటర్ అధ్యక్షులు వరికుప్పల శ్యామ్, చింతల కృష్ణస్వామి, వేణుగోపాల్‌రెడ్డి, జింకల మల్లేష్, మధుబాబు, గండికోట కుమార్, జింకల హరి ముదిరాజ్, మల్కరి పద్మ, గాయత్రితో పాటు పలువురు పాల్గొన్నారు.

విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి - సుందరయ్య పార్కు వద్ద కెవిపిఎస్ నిరసన ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : విఆర్ఏల పట్ల కెసిఆర్ మొండి వైఖరి విడనాడి, తక్షణమే వారి డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని డిమాండ్ చేస్తూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ గ్రామ్గ్రామ రెవెన్యూ సహాయకులు గత నెల రోజులు గడిచినా సిఎం మొండిగా వ్యవహరించడం మంచిది కాదని, విఆర్ఏలు చేస్తున్న ఆందోళన న్యాయమైందని, ధర్మపోరాటమని అన్నారు. సిఎం కెసిఆర్ మూడు విడతలుగా విఆర్ఏలకు ఇచ్చిన వాగ్దానం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. విఆర్ఏలలో అత్యధికంగా దళితులు, పేదలున్నారని, అందుకే సిఎం వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేస్కేల్ గొంతెమ్మ కోరిక కాదని, సిఎం ఇచ్చిన వాగ్దానమేనని గుర్తు చేశారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా తక్షణమే విఆర్ఏ జేఏసీతో చర్చలు జరిపి పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు అర్హత కలిగిన వారికి పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, కూరపాటి రమేశ్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందిపాటి మనోహర్, అతిమెల మానిక్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు డి.రాధాకృష్ణ, కోట గోపి, తిప్పారపు సురేశ్‌కుమార్, దినకర్, మంద సంపత్, డి.రాంమూర్తి, కెవిపిఎస్, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : అనుమానాస్పద స్థితిలో బాత్రూంలో ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శ్రీకాంత్, శ్రావణి(20)లు కుటుంబ సభ్యులతో కలిసి పద్మానగర్ ఫేజ్2లో నివాసం ఉంటున్నారు. భార్యాభర్తలు ఇద్దరు స్క్రాప్, కూరగాయాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే గురువారం ఉదయం శ్రావణి బాత్రూంకు వెళ్ళి ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు బాత్రూంకు వెళ్ళి చూడగా ఉరివేసుకొని కనిపించింది. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మూడు నెలల క్రితమే కొడుకు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారని స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మృతురాలు శ్రావణి (ఫైల్)

జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

జస్టిస్ ఎన్.వి.రమణకు కృతజ్ఞతలు తెలిపిన ఫెడరేషన్

సైఫాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త : జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ నిర్మాణం సమస్యలపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇవ్వడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటి హర్షం వ్యక్తం చేసింది. ఇది తెలంగాణ జర్నలిస్టుల విజయమని, ఫెడరేషన్ చేసిన పోరాటాల ఫలితమని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య తెలిపారు. జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న ఇళ్ళ స్థలాల సమస్యలపై తమ ఫెడరేషన్ అనేక పోరాటాలు చేసిందని, పలు మార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలను సమర్పించిందని, మూడు సార్లు రాష్ట్ర వ్యాప్త ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. గత ఏడాది జూన్ 15వ తేదీన ఇళ్ళ స్థలాల సమస్యపై ఫెడరేషన్ ప్రతినిధి బృందం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణను కలిసి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నాడు జస్టిస్ ఎన్.వి.రమణ తమకు ఇచ్చిన హామీ మేరకు ఆయన పదవి విరమణ చేసే ముందు సానుకూల తీర్పు ఇచ్చి జర్నలిస్టులకు న్యాయం చేయడం సంతోషకరమన్నారు. జస్టిస్. రమణకు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరుపున, యావత్ తెలంగాణ జర్నలిస్టుల పక్షాన వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆదే విధంగా గత రెండేళ్ళుగా నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల విషయంలో కూడా తమ ఫెడరేషన్ పలు మార్లు కేంద్ర మంత్రులు, రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని వారు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కారమిస్తామని హామీ ఇవ్వడం పట్ల ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినేట్ ఆమోదం ద్వారా ప్రత్యేకంగా ప్రత్యేకంగా జీవో జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇళ్ళ స్థలాల కేటాయింపులో ఏలాంటి అడ్డంకులు రాకుండా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

అద్భుతం అమోఘం మాధురి వీణావినోదం - 'మధుర వీణగాన విధుషీమణి' బిరుదుతో సత్కారం

చిక్కడపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : 'సారే జహాసే అచ్చా' దేశభక్తి గీతాన్ని లయబద్ధంగా వీణ తీగలపై మీటిన ప్రముఖ వీణా విద్వాంసురాలు ఎ.ఎస్. మాధురి అధివో అల్లదివో అంటూ అన్నమాచార్యుల వారి కీర్తలను కూడా అంతే అద్భుతంగా పలికించి సంగీతప్రియుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని బాలాజీ మ్యూజికల్ అధినేత రామోజీ ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల, ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు, ప్రముఖ సినీనటులు చిరంజీవి జన్మదినోత్సవా న్ని పురస్కరించుకుని తెలుగు హిందీ సినీ సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా విశ్రాంత ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి డాక్టర్ ఆర్.వి.చంద్రవదన్ హాజరై ఎంతో అద్భుతంగా వీణాకచేరీ నిర్వహించిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ డాక్టర్ ఏఎస్.మాధురికి 'మధుర వీణగాన విధుషీమణి' బిరుదుతో సత్కరించి అభినందించారు. కాగా వీణావినోదంకు వయోలిన్‌పై వియ్‌కృష్ణ, మృదంగం వీరాస్వామి వాద్యసహకారాన్ని అందించారు. కార్యక్రమంలో సంగీత కళాభారతి మల్లాది కనకరత్నం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు జి.వెంకటరావు, బి.చక్రపాణి, రమేశ్‌కుమార్, శ్రీరామ్, శ్యామల, లక్ష్మీభారతి, సరిత, సరిత, అరుణ తదితరులు అద్భుతంగా గానం చేశారు. కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా గాయనీ శశిరేఖ నిర్వహించారు.

వడ్డేపల్లిని కలిసిన బిజెపి మహిళా కార్యదర్శి లక్ష్మీ

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 25, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీలో త్వరలో చేరనున్న తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డ్ మెంబర్ వడ్డేపల్లి రాజేశ్వర రావని బాలాజీనగర్ డివిజన్ బిజెపి సెక్రటరీ లక్ష్మీ బీజేవైఎం నేతలతో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్చాన్ని అందజేశారు. వడ్డేపల్లి భాజపాలో చేరడం పట్ల బిజేవైఎం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర డివిజన్‌కు చెందిన బీజెవైఎం నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్, గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వరరావుకు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న బిజెవైఎం నేతలు

బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జిమ్నాస్టిక్ విజేతలకు బహుమతుల ప్రదానం

జీడిమెట్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో వీజె జిమ్నాస్టిక్స్ అధినేత విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో జిమ్నాస్టిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 10వ తరగతి విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. జిమ్నాస్టిక్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులకు మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, కెవిన్ వెంకటరమణారెడ్డి, అభ్యాస స్కూల్ ప్రిన్సిపల్, సుచిత్ర అకాడమీ, అభ్యాస స్కూల్, చిరాక్ పాటశాల, వీజె జిమ్నాస్టిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నేతాజీకి రివార్డు ప్రకటించిన సి.పి. సి.వి. ఆనంద్

రివార్డును అందజేస్తున్న సి.పి.సి.వి. ఆనంద్

కంటోన్మెంట్, ఆగస్టు 25, ప్రభాతవార్త : క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నేతాజీ సర్వీస్‌లను గురించి గురువారం నగర పోలీసు కమిషనర్ రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా మారేడ్‌పల్లి పోలీ సులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ఇన్‌స్పెక్టర్ నేతాజీకి అభినందనలు తెలియజేశారు.

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పది - రామక్రిష్ణ

కంటోన్మెంట్, అగస్టు 25, ప్రభాతవార్త : అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. గురువారం 5వ వార్డు మహాత్మగాంధీ నగర్‌లోని తాయమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తనవంతు కృషి చేస్తామన్నారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు వెంకటప్ప, సిద్దప్ప, మల్లప్ప, రాజు, హన్మంత్, శేఖర్, వీరేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మగాంధీ నగర్‌లో అన్నదానం చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం.21/SE/KPZ/GHMC/2022-23, తేదీ: 24.08.2022, పై నిట్ నం. పని పేరు: SWD జంక్షన్ అభివృద్ధి, బాక్స్ కల్వర్ట్‌ల పని, అంచనా మొత్తం ECV (రూ.లక్షలలో) 618.00, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు మరియు సమయము: 25.08.2022 మ.02.00 గం., 29.08.2022 మ.02.00 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: SE, KPZ, GHMC 9989930363.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, కూకట్‌పల్లి జోన్, GHMC

DIPR.No.6059-PP/CL/Advt/1/2022-23, తేదీ: 25.08.2022

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500 001.

O.A.NO: 255 OF 2020

Between:
Bank of Baroda, (Erstwhile Vijaya Bank), Zosarb Branch No. 6-1-84/13, 1st Floor, Khusru Jung House, secretariat Road, Saifabad, Hyderabad - 500 004. Rep. by its Chief Manager
...Applicant

AND

M/s. Ramson Food Processing Industries & Others
...Defendants

SUBSTITUTED SERVICE OF SUMMONS UNDER RULE 23 (viii) OF DRT (PROCEDURE) RULES, 1993

To,
1. **M/s. Ram

అక్రమమా?..సక్రమమా?

- సరూర్‌నగర్ పోస్టాఫీసు నుంచి జానకిఎన్‌క్లేవ్ వరకు రోడ్డుకు ఇరువైపులా కొనసాగుతున్న నిర్మాణాలు
- పెండింగ్‌లో ఉన్న రోడ్డు విస్తరణ ప్రతిపాదనలు

రోడ్డులోని కొన్ని నిర్మాణాలు

సైదాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సరూర్ నగర్ పోస్టాఫీసు నుంచి బృందావన్ కాలనీ, సాయినగర్ మీదుగా జానకి ఎన్‌క్లేవ్ వరకు రోడ్డుకు ఇరువైపులా భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అయితే ఈ రోడ్డులో రోజు రోజుకు ట్రాఫిక్ అంతకంతకు పెరుగుతుంది. కర్మన్‌ఘాట్ నుంచి కొత్తపేట వైపుకు వెళ్లడానికి దగ్గర దారి కావడంతో ట్రాఫిక్ నానాటికి పెరుగుతుంది. నాలుగు రోడ్ల కూడలి అయిన సరూర్‌నగర్ పోస్టాఫీసు చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య నిత్యకృత్యంగా మారింది. ఈ రోడ్డులో వాహనదారుల రాకపోకల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని చాలా కాలంక్రితమే రోడ్డును ట్రాఫిక్‌కు అనుగుణంగా విస్తరించాలన్న ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. మొదట్లో 100 ఫీట్లకు విస్తరించాలని ప్రతిపాదించినప్పటికి స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ గురించి స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా చాలా సార్లు ప్రస్తావించారు. అయితే వివిధ కారణలతో విస్తరణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

అక్రమమా?..సక్రమమా?... రోడ్డువిస్తరణ ప్రతిపాదనలున్నప్పటికి ప్రస్తుతం రోడ్డుకిరువైపులా కొత్తనిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీంతో ఈ నిర్మాణాలు అక్రమమా లేక సక్రమమా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ అధికారులే అనుమతించి ఉంటే రోడ్డు విస్తరణ ప్రారంభించి నప్పుడు ఈ నిర్మాణాల వద్ద రోడ్డు విస్తరణ ఎలా చేపడుతారో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఎవరిదీ బాధ్యత... రోడ్డు విస్తరణ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండగానే నిర్మాణాలకు అనుమతిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు రాబోయే రోజుల్లో రోడ్డు విస్తరణ జరిగే సమయంలో ఇప్పుడు జరిపే నిర్మాణాలకు ఎలాంటి నష్టం వాటిల్లదనే గ్యారంటీ ఇస్తారా అన్నది అధికారులకే తెలియాలి.

నోటీసులు ఇస్తాం: ఎసిపి వీరస్వామి ... సరూర్‌నగర్‌నుంచి జానకి ఎన్‌క్లేవ్‌కు వెళ్లే రోడ్డును విస్తరించాలన్న ప్రతిపాదనలు ఉన్నమాట వాస్తవమేనని టౌన్ ప్లానింగ్ అధికారి వీరస్వామి తెలిపారు. అనుమతి లేని నిర్మాణాలకు నోటీసులు ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

సామాన్యులపై ఆర్థిక భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం : మల్‌రెడ్డి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మల్ రెడ్డి రంగారెడ్డి

ఎల్.బి.నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతుందని పడుతుందని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు టిపిసిసి అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గురువారం గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఛలో ఢిల్లీ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమవేశంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అధికారంలో వుండి గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యావసర ధరలు పెంచారని ఆరోపించారు. సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్న నేపథ్యంలో ఛలో ఢిల్లీ రాంలీలా మైదానంలో నిర్వహించబోయే సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ డివిజన్, మండల్, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ అధ్యక్షులు, మహిళా విభాగం ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందొళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ముందస్తు అరెస్టులతో బిజెపి నాయకులను బెదిరిస్తే సహించేది లేదు : బచ్చిగళ్ల రమేష్

తుర్కయాంజాల్, ఆగస్టు 25 ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగర కలాన్‌లో గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి సిఎం కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో ఆదిబట్ల పోలీసులు ఉదయమే బిజెపి నాయకుల ఇళ్లవద్దకు చేరుకొని, భయభ్రాంతులకు గురిచేసి వారిని ముందస్తు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఈ అరెస్టులను పిరికిపంద చర్యగా భావిస్తున్నామని, సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారని పేర్కొన్నారు. కెసిఆర్ దళితుల అభివృద్ధి కోరే వారైతే అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలైన పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ నుండి వెంటనే నిధులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షకు పైగా జనాభా ఉన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఒక్క జూనియర్, డిగ్రీ కాలేజ్, యువకులు వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవడానికి ఒక్క ఐటిఐ కాలేజీ కూడా లేవని ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వాటిని వెంటనే వీటిని మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధికారుల సమన్వయ లోపాలతో అవస్థలు

రోడ్డుపై నిలిచిన మురుగునీటిని పరిశీలిస్తున్న నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులమధ్య సమన్వయ లోపాలకారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెంనవజీవన్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలోని తిరుమల కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో ట్రంక్‌లైన్ పనుల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ ధ్వంసమై మురుగునీరు రోడ్లపైనే పేరుకు పోతోందని తెలిపారు. రోడ్డు పక్కన ఖాళీ ప్రాంతంలో నిలిచిపోవడంతో దుర్గంధం, దోమలు పెరిగిపోయి కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ట్రంక్‌లైన్ పనులు సైతం 4 నెలలుగా నిలిచిపోవడంతో కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నా... అధికారులు మాత్రం పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వివరించారు. 2 శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి వెంటనే సమస్య పరిష్కారానికి కృషిచేయాలన్నారు.

కేబుల్ టివి ఆపరేటర్ల సంక్షేమానికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి : రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్

సైదాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త: కేబుల్ టివి ఆపరేటర్ల వ్యవస్థను పరిశ్రమగా గుర్తించి వారి సంక్షేమానికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణా రాష్ట్ర కేబుల్ టివి ఆపరేటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్ర కేబుల్ టివి ఆపరేటర్ల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26,27,28వ తేదీలలో సిఎన్‌సి గ్రూప్ ఆధ్వర్యంలో హైటెక్ సిటీలో జరిగే 10వ ఎక్స్‌పోకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేబుల్ ఆపరేటర్లు అందరు తప్పని సరిగా హాజరై నూతన టెక్నాలజీ గురించి తెలుసుకోవాలన్నారు. అతి తక్కువ ధరకు ప్రజలకు వినోదం అందిస్తున్నది కేబుల్ టివి ఆపరేటర్లేనని, రాబోయే రోజుల్లో నూతన టెక్నాలజితో మరింత చౌకగా వినోదాన్ని అందించవచ్చని అన్నారు. టివి ఉన్నంత కాలం కేబుల్ ఆపరేటర్లు ఉంటారని, మల్టినేషనల్ కంపెనీల గురించి ఎవరు భయపడవద్దని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేబుల్ టివి ఆపరేటర్ల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.100 కోట్ల నిధులు కేటాయించి, కేబుల్ ఆపరేటర్లకు సబ్సిడిపై పరికరాలు అందజేయాలని, ఛానల్స్ ఎంఆర్‌పి, జిఎస్‌టి, పోల్ టాక్స్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, భాస్కర్, చక్రి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టిని మరల్చడానికే ప్రభుత్వ కుట్ర

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

సైదాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త: టిఆర్ఎస్ నాయకులపై వస్తున్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే రాష్ట్రంలో మతకల్లోలాను సృష్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి జీర్ణించుకోలేక పోతున్న ప్రభుత్వం, 16 రాష్ట్రాలలో నిషేధించబడిన మునావర్ షోకు అనుమతి ఇచ్చి రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ప్రజల దృష్టి మరల్చడానికి ఎంఐఎంతో కలిసి కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపినాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తన అరాచకాలను ఆపకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన విధంగా బుద్ధిచెబుతారని ఆయన అన్నారు.

రూ.పది లక్షలతో సిసి రోడ్డు పనులు : బేతి

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ ప్రగతినగర్‌లో రూ.పది లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను గురువారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రగతినగర్‌లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, డిఇ నాగమణి, ఎఇ శ్వేత, కాలనీ అధ్యక్షుడు బొబ్బల వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, ఎం.డి.ముస్తాక్, జెసిబి రాజు, లింగనాయక్, రవి నాయక్ పలువురు స్థానికులు పాల్గొన్నారు.

చిన్నారి గుండె ఆపరేషన్‌కు చేయూత

నిరుపేద చిన్నారి గుండె ఆపరేషన్‌కు చేయూత అందించిన మంత్రి హరీష్‌రావు, బండారి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌కు చెందిన పొదుపు సంఘంసభ్యురాలు కళావతి మనవరాలికి పుట్టకతోనే గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతుండడంతో చిన్నారి ఆపరేషన్‌కు మంత్రి హరీష్‌రావు చేయూత అందించారు. టిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి సహకారంతో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ స్పందించి మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో మంత్రి హరీష్‌రావు చిన్నారి గుండె ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేయాలని నిమ్స్ ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. చిన్నారి ఆపరేషన్ కోసం తక్షణమే స్పందించి చేయూత అందించినట్లు టిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కళావతి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ్ చెత్త ఆటోలు క్రమం తప్పకుండా చెత్తను సేకరించాలి : మొద్దు లచ్చిరెడ్డి

చెత్త ఆటో డ్రైవర్ల సమావేశం పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త : బియన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ్ చెత్త ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై మాట్లాడుతూ కాలనీ, బస్తీలనుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ఎప్పటికప్పుడు చెత్తను సేకరించాలని, చెత్తను సేకరించేటప్పుడు తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, ఆటోలు నడిపేవారికి ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, మద్యం తాగి ఆటోలు నడపకూడదని సూచనలు ఇచ్చారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంహెచ్ఓ రాచర్ల శ్రీనివాస్, సర్కిల్ రాంకీ సంస్థ మేనేజర్ రవినాయక్, ప్రియాంక, అజీమ్‌ద్దీన్, జవాన్ శ్రీనివాస్, జిల్లా అర్బన్ కార్యవర్గ సబ్యులు నరసింహారెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటి విద్యార్థి సురేష్ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి: బిఎస్‌పి

సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త: ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థి సురేష్ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి పార్టీ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా సురేష్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే సురేష్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ గురువారం బడంగ్‌పేట్‌లోని అంబేద్కర్ విగ్రహంవద్ద బిఎస్‌పి గ్రామశాఖ అధ్యక్షుడు గట్టు వెంకటేశ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ గురుకులాల కార్యదర్శిగా ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తప్పుకొన్న తర్వాత గురుకులాల పరిస్థితి బాగాలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్లక్ష్య ధోరణి వీడి బాసర ట్రిపుల్ ఐటి హాస్టల్, ప్రభుత్వ గురుకులాల సమస్యలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగిలి ఇందిర, లక్ష్మీదాస్, సునంద, కర్రె రాజ్‌కుమార్, వెంకటేశ్, అమరేందర్, గుడ్ల జ్ఞానేశ్వర్, నల్లా చెన్నయ్య, అన్నా హజారే, జంగయ్య, గార్లపాటి యాదయ్య, అనిత, పద్మ, సరిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఈటెలకు శంకర్‌రెడ్డి పరామర్శ

ఈటెలతో కలిసి మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త: పితృ వియోగంలో ఉన్న హుజూరాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి ముఖ్య నాయకుడు ఈటెల రాజేందర్‌ను మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి పరామర్శించారు. ఈటెల తండ్రి ఈటెల మల్లయ్య (104) మృతి చెందారని తెలుసుకున్న ఆయన పలువురు పార్టీ నాయకులతో కలిసి కరీంనగర్ జిల్లా కమలాపూర్ వెళ్ళి మల్లయ్యకు నివాళులర్పించారు. అనంతరం ఈటెలను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశెట్టి కుమార్, ఎం.నర్సింహ పాల్గొన్నారు.

పితృ వియోగంలో ఉన్న ఈటెలకు అందెల పరామర్శ

పితృవియోగంలో ఉన్న హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ పరామర్శించారు. ఆయన బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, నాయకులు మంత్రి మహేష్ ముదిరాజ్, నిమ్మల రవికాంత్‌గౌడ్ తదితరులతో కలిసి కరీంనగర్ కమలాపూర్‌వెళ్ళి ఈటెల తండ్రి మల్లయ్య భౌతిక కాయానికి నివాళులర్పిం చారు. అనంతరం ఈటెలను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత : ఛైర్మన్ వాసుదేవరెడ్డి

పారా అథ్లెట్ లోకేశ్వరిని అభినందిస్తున్న ఛైర్మన్ వాసుదేవరెడ్డి

మలక్‌పేట, ఆగస్టు 25 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ క్రీడాకరులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 18, 19వ తేదీలలో నిర్వహించిన పారా అథ్లెట్ ఛాంపియన్ షిప్-2022లో షాట్ ఫుట్, డిస్కస్ త్రో మహిళా విభాగంలో సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించిన తెలంగాణకు చెందిన పి.లోకేశ్వరిని మలక్‌పేట వికలాంగుల సంక్షేమ కార్యాలయంలో వాసుదేవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తాను సాధించిన విజయాలను తెలియజేయడంతో ఆయన హర్షం వ్యక్తంచేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రానించి రాష్ట్రానికి తగిన గుర్తింపు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ వి.వేణు, పారా అథ్లెట్ అసోసియేషన్ కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం: చల్లా

చల్లా నరసింహారెడ్డి కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

ఎల్.బి.నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీకి మహేశ్వరంలో పూర్వ వైభవంలోకి వస్తుందని డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని వివిధ పార్టీలనుండి చల్లా నరసింహారెడ్డి యువజన నాయకులు చిన్న ముదిరాజ్, మాజీ సెన్సర్ బోర్డు మెంబర్ బోయిని శంకర్ యాదవ్, నాయకులుఎన్. సతీష్ గౌడ్, కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో రెండు వందల మంది యువకులు, మహిళా కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపైన నమ్మకం పెరిగిందని దీంతో కాంగ్రెస్లో లేదా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరడం శుభసూచికమన్నారు. అన్ని వర్గాలవారికి, అన్ని మతాలవారికి సమన్యాయం జరగాలంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రబుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అందరిలక్ష్యం మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించండం, గెలిచినా తరువాత ప్రతి ఇంటికి తిరిగి ప్రతి ఒక్కరికి ప్రబుత్వ అభివృద్ధి ఫలాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చల్లా బాలరెడ్డి, సిద్ధాల శ్రీశైలం, ఎరుకల వెంకటేష్, కీసర యాదిరెడ్డి, సురేందర్ రెడ్డి, గెల్లా సుభాష్ రెడ్డి, ఐతారాజు భాస్కర్, శివ, రవి, నవీన్, బాలకుమార్ మల్లికార్జున్, విజేందర్, రాము, అశోక్ పాల్గొన్నారు.

ఎస్సి స్టడీ సర్కిల్ లో సివిల్ సిర్విస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ కోసం ఉచిత శిక్షణ

మలక్‌పేట, ఆగస్టు 25 ప్రభాతవార్త: బంజారాహిల్స్‌లోని ఎస్సి స్టడీ సర్కిల్ లో సివిల్ సిర్విస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎస్సి అధికారి డిఎస్‌సిడిఓ రామారావు సంచాలకులు డాక్టర్ సుచరితరాయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. WWW.TSSCSTUDYCICRLE.CO.IN వెబ్‌సైట్ ద్వారా సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ప్రవేశపరీక్షను సెప్టెంబర్ 18న హైద్రాబాద్ వరంగల్,నిజామాబాద్ జిల్లా కేంద్రాల్లో ఉదయం 10:30నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు,మరిన్ని వివరాలకు 040-23546552 నంబరును సంప్రదించాలని సూచించారు.

ఆధార్-ఓటరు కార్డు అనుసంధానం చేయించుకోవాలి: కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త: ఓటర్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయించుకోవడానికి స్వచ్ఛందంగా ఓటర్లు ముందుకు రావాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్ బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ శ్వేత, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డిలు తమ ఓటరు కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆధార్-ఓటరు కార్డుల అనుసంధానం కోసం ప్రతి కాలనీలో ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేస్తామని, జిహెచ్ఎంసి సిబ్బందికి ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శరత్‌చంద్, కళ్యాణ్, శ్రీకాంత్‌రెడ్డి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గాజుల మధుకు మాతృ వియోగం

సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ప్రధాన కార్యదర్శి, జిల్లెలగూడకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు గాజుల మధుకు మాతృ వియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి గాజుల చంద్రకళ గురువారం స్వగ్రామం సిరిసిల్లలో కన్నుమూశారు. మధు తండ్రి గాజుల బాలమల్లయ్య మృతి చెందిన సరిగ్గా మూడు నెలలకే ఆయన తల్లి కూడా కన్నుమూయడం గమనార్హం. అయితే పలువురు బిజెపి నాయకులు మధును పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రాజకీయ కక్షతోనే కవితపై ఆరోపణలు

ఎమెల్సీ కవితను కలిసి సంఘీభావం తెలుపుతున్న బిక్షపమ్మ తదితరులు

సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త: ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఏ మాత్రం సంబంధం లేకున్నా రాజకీయ కక్షతో ఆమె పరువు ప్రతిష్టలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు బిక్షపమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమె అసోసియేషన్‌కు చెందిన పలువురు సభ్యులతో కలిసి కవిత వద్దకు వెళ్ళి తమ సంఘీవావం తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపమ్మ మాట్లాడుతూ కవిత రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆమెపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కవితకు తెలంగాణ మహిళా లోకం అండగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, శోభారాణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఓ.యూ బస్తీవాసుల విద్యుత్ బకాయిల సమస్యపై విసితో చర్చించిన డిప్యూటీ మేయర్

వైస్ చాన్స్‌లర్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, ఆగస్టు 25 ప్రభాతవార్త: ఓ.యూ బస్తీవాసులకు సంబంధించి విద్యుత్ బకాయిల సమస్యపై డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్‌తో చర్చించారు. ఓ.యూలోని 9 బస్తీవాసులు విద్యుత్ బకాయిలు ఉన్నాయని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో బస్తీవాసులు రాస్తారోకో చేసిన సంఘటన తెలిసిందే. బస్తీవాసుల ఫిర్యాదుతో డిప్యూటీ మేయర్ విసిని కలిసి బస్తీవాసు